
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక



ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 306 | శుక్రవారం 5 సెప్టెంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-







# మధ్యవర్తిత్వంతో సత్వర న్యాయం

- ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్సులో సీఎం చంద్రబాబు
- విశాఖలో ఏడీఆర్ సెంటర్ ఏర్పాటుకు సిద్ధం
- ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ ద్వారా న్యాయం అందరికీ అందుబాటులోకి రావటంతో పాటు వేగంగా సమర్థవంతంగా చేరుతుంది
- మీడియేషన్ అంశం భారత్ కు కొత్తకాదని తరాలుగా మనకు అందుబాటులో ఉంది

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి విశాఖపట్నం**

"పురాణాల్లో శ్రీకృష్ణుడు ఓ సమర్థవంతమైన మధ్యవర్తిగా వ్యవహరించారు. గతంలో మన పూర్వీకులు, గ్రామపెద్దలు సమర్థంగా మధ్యవర్తిత్వప్రక్రియను సమ ర్థవంతంగా నిర్వహించారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఈ వ్యవస్థలో మీడియేషన్, ఆర్బిట్రేషన్ ప్రక్రియలే ముఖ్య భూమిక పోషిస్తాయని అన్నారు. శుక్రవారం విశాఖలో జరిగిన ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్సుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ ద్వారా న్యాయం అందరికీ అందుబాటులోకి రావటంతో పాటు వేగంగా సమర్థవంతంగా చేరుతుందన్నారు. మీడియేషన్ అంశం భారత్ కు కొత్తకాదని తరాలుగా మనకు అందుబాటులో ఉందని తెలిపారు. ముఖ్య మంత్రి ఇంకా మాట్లాడుతూ.. ' విశాఖపట్నంలో జ్యుడీషియల్, మధ్యవర్తిత్వ రంగాలపై చారిత్రాత్మక కాన్ఫరెన్స్ నిర్వహించటం - మిగతా3లో

# ఆందోళన వద్దు



- 53 వేల మెట్రిక్ టన్నుల యూరియా వస్తోంది
- అధికారిక లెక్కలు - గ్రౌండ్ లెవెల్ నిల్వలపై తనిఖీ చేయాలి
- కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

రాష్ట్రంలో యూరియా నిల్వలు, పంపిణీ, సరఫరాలపై క్రిష్ణా, ఎన్టీఆర్, శ్రీకాకు ళం, బాపట్ల, విజయనగరం, కడప, ఏలూరు, శ్రీ సత్యసాయి జిల్లాల కలెక్టర్లతో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్లతో మంత్రి మాట్లాడుతూ జిల్లాల్లో యూరియా సరఫరా సమస్యలపై కలెక్టర్లు ప్రత్యేక దష్టి సారించి సమస్యలను అధిగమించాలని సూచించారు. అధికారిక లెక్కలు - గ్రౌండ్ లెవెల్ నిల్వల్లో ఎలాంటి తేడా లేకుండా పర్యవేక్షణ జరగాలని ఆదేశించారు. జిల్లాల్లో ఉన్న యూరియా నిల్వల వివరాలను తక్షణం - మిగతా3లో



## వందే భారత్ స్లీపర్ వర్షెన్ వచ్చేస్తోంది

- ఈ నెలాఖరికి పట్టాలెక్కనున్న తొలి రైలు
- ఈ రైళ్లకు ప్రయాణికుల నుంచి ఆదరణ లభిస్తుండడంతో సుదూర ప్రాంతాల ప్రయాణికులను దృష్టిలో పెట్టుకొని వందే భారత్‌లో స్లీపర్ వెర్షన్‌ను తీసుకువస్తున్న విషయం తెలిసిందే.
- ఈనెల చివరి నాటికి దేశంలోనే తొలి వందే భారత్ స్లీపర్ రైలు అందుబాటులోకి రానున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడి




# 18 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

## గవర్నర్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ విడుదల

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ శు క్రవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. 18న ఉదయం 9 గంటలకు శాసనసభ ప్రారంభం కానుండగా అదే రోజు ఉదయం 10 గంటలకు శాసన మండలి ప్రారంభం కానుంది. అసెంబ్లీ ఎన్ని రోజులు నిర్వహిస్తారనేది బీఏసీ సమావేశంలో నిర్ణయం తీసుకుంటారు

# రాష్ట్రాభివృద్ధికి సహకారం అందించండి

- ప్రధాని మోదీని కోరిన మంత్రి లోకేశ్
- విశాఖలో యోగాంధ్ర నిర్వహణపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను ప్రధానికి ఇచ్చిన లోకేశ్
- ఏపీలో సెమీ కండక్టర్ యూనిట్ మంజూరు చేసినందుకు కతజ్ఞతలు
- రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల స్థాపనకు చేయూత అందించాలి
- విద్యాప్రమాణాల మెరుగుదలకు రాష్ట్ర విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేస్తున్నామని.. ఉన్నతవిద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు సహకారం అందించాలి



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి న్యూ ఢిల్లీ**

రాష్ట్రాభివృద్ధికి అన్నివిధాలా సహకారం అందించాలని మంత్రి నారా లోకేశ్ ప్రధాని నరేంద్రమోదీని కోరారు. ఈ సందర్భంగా విశాఖపట్నంలో యోగాంధ్ర నిర్వహణపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను ఈ సందర్భంగా ప్రధానికి లోకేశ్ బహుకరించారు. ప్రధాని నరేంద్ర మోదీతో మంత్రి నారా లోకేశ్ శుక్రవారం భేటీ అయ్యారు. కేంద్ర సాయం, పెండింగ్ ప్రాజెక్టులు, కేంద్ర పథకాల అమలు, తాజా రాజకీయ పరిస్థితులపై ప్రధానితో ఆయన చర్చించారు. సుమారు 45 నిమిషాల పాటు ఈ భేటీ సాగింది. రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు సహకారం అందించాలని ప్రధానిని లోకేశ్ కోరారు. ఏపీలో సెమీ కండక్టర్ యూనిట్ మంజూరు చేసినందుకు కతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల స్థాపనకు చేయూత అందించాలని - మిగతా3లో

# కూటమి నేతల్లో ఓవర్ కాన్ఫిడెన్స్

**విజయవాడ :** అత్యధిక స్థానాలు గెలిచినప్పుడు అతి విశ్వాసం ఎక్కువగా ఉంటుంది. ఇక మనకు తిరుగేలేదనిపిస్తుంది. మరో కొన్ని దశాబ్దాల పాటు తమదే విజయం అని భ్రమిస్తుంది. అది ఎవరికైనా అంతే జరగుతుంది. అంతా ఫీల్ గుడ్ ఫ్యాక్టరే కనపడుతుంది. గతంలో వైసీపీ అధినేత జగన్ కూడా 151 నియోజకవర్గాల్లో గెలుపు సాధించగాలనే ఆయనను ఎవరూ పట్టుకోలేకపోయారు. ఇక మరో ముప్పయేళ్లు తానే సీఎం అని చెప్పుకొచ్చారు. టీడీపీ పూర్తిగా పతనమయిందని కూడా వ్యాఖ్యానించారు. ఇప్పుడు కూడా చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు అదే తరహాలో కనిపిస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను చూసి 2029 ఎన్నికల్లోనూ తమదే విజయం అని గట్టిగా నమ్ముతున్నారు. తాము చేస్తున్నసంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి తమను మరోసారి అందలం ఎక్కిస్తుందని గుడ్డి నమ్మకంతో ఉన్నట్లు కనిపిస్తుంది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అలా లేవు. ఎమ్మెల్యేలపై ఏడాదిలోనే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుంది. చంద్రబాబు ఎంత కష్టపడినా, పవన్ కల్యాణ్ తాను నీతి నిజాయితీగా ఉన్నానని చెబుతున్నప్పటికీ లోకల్ పాలిటిక్స్ కూటమిని గెలుపుదిశగా నడిపించలేవన్న విషయాన్ని గ్రహించాలి. ఎమ్మెల్యేలు చేస్తున్న పనికి ఏం చర్యలు తీసుకున్నప్పటికీ రానున్న ఎన్నికల్లో గెలుపు అనేది చాలా కష్టమేనని రాజకీయ విశ్లేషకులు సయితం అంగీకరిస్తున్నారు. ఎందుకంటే ఎమ్మెల్యేలను మార్చినా, వారి ప్రభావం ఖచ్చితంగా నియోజకవర్గంలో పడుతుందని గత ఎన్నికల్లో వైసీపీ అధినేత తీసుకున్న నిర్ణయాలే ఉదాహరణ అని గుర్తుంచుకుంటే మంచిది. గత ఎన్నికల్లో 164 స్థానాల్లో కూటమి గెలిచిన తర్వాత ఎక్కువమంది నియోజక వర్గ ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గానికి సామంతరాజుగా మారిపోయారు. అక్కడ చంద్రబాబు, లోకేశ్ ఆదేశాలు చెల్లుబాటు కావు. ప్రతిపక్ష బలహీనంగా ఉండటంతో చంద్రబాబు గుడ్డినమ్మకంతో ముందుకు వెళుతున్నారు. పవన్ కల్యాణ్ కూడా వైసీపీని ఇక అధికారంలోకి రానిచ్చేది లేదని బీరాలు పలుకుతున్నారు. కాని 2024 వరకూ ఆ మాటలను జనం నమ్మారు. ఇక పవన్ కల్యాణ్ మాటలను కూడా జనం విశ్వసించే పరిస్థితుల్లో లేరన్నది వాస్తవం. ఎంత చెప్పినా,



ఎన్ని శపథాలు చేసినా.. ఎంత గ్లామర్ ఉన్నప్పటికీ రాజకీయాలనేవి అందలం ఎక్కించినంత సులువుగానే కిందకు పడేస్తాయన్నవిషయాన్ని మరచి ఇద్దరు నేతలు వ్యవహరిస్తున్నారన్న కామెంట్స్ బలంగా వినపడుతున్నాయి. ఎంత బాగా పరిపాలన చేసినా.. ఎన్ని సంక్షేమ పథకాలను అమలు చేసినా.. ఇదిగో అభివృద్ధి అని చాటి చెప్పినా ప్రజలు మార్పు కోరుకుంటారు. అది చంద్రబాబును, పవన్ కల్యాణ్ ను చూసి ఓటెయ్యరు. తమ నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు ఈ ఐదేళ్ల పాటు వ్యవహరించిన తీరును బేరీజు వేసుకుని జనం ఓట్లేస్తారు. పథకాలు ఎవరు వచ్చినా ఇస్తారు. అభివృద్ధి అనేది ఎవరు వచ్చినా జరుగుతుందన్న నమ్మకం జనంలో ఉంటుంది. అదే సమయంలో నియోజకవర్గంలో ఎమ్మెల్యేలను చూసి మాత్రమే ఒక నిర్ణయానికి వచ్చేస్తారు. అది పార్టీలకు శాపంగా మారుతుందని గుర్తుంచుకోవాలి. అందుకే గుడ్డిగా నమ్మకుండా మరో నాలుగేళ్ల సమయంలో ఏదైనా పెనుమార్పు లు తీసుకు రాగలిగితే తప్ప కూటమి ఓటమి నుంచి బయటపడే అవకాశాలు లేవన్నది విశ్లేషకులు బలంగా చెబుతున్నారు. మరి చంద్రబాబు ఏం చేస్తారన్నది చూడాలి.

# ఉత్తరాంధ్రపై కూటమి ఫోకస్

**విశాఖపట్టణం :** చంద్రబాబు- పవన్ ఫోకస్ అక్కడే. గత తెలుగుదేశం ప్రభుత్వంలో అమరావతి జపం చేశారని ఉత్తరాంధ్రని విస్మరించారని విమర్శలు ఉన్నాయి. ఏపీలో టీడీపీ కూటమి నేతలు ఉత్తరాంధ్ర మీద పూర్తి ఫోకస్ పెట్టేశారు అందుకే వరుసగా పర్యటనకు చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఒకరి తరువాత ఒకరు ఉత్తరాంధ్రాకు వస్తూనే ఉన్నారు. చంద్రబాబు విషయమే తీసుకుంటే గత నెల 29న వచ్చి అనేక కార్యక్రమాల్లో పాల్గొన్న బాబు సెప్టెంబర్ 2న మరోసారి విశాఖ వచ్చి స్థానిక అధికార కార్యక్రమాల్లో పాల్గొన్నారు తిరిగి ఈ నెల 5న ఆయన విశాఖ వస్తున్నారు. ఒక వారంలో మూడు సార్లు బాబు రావడం అంటే రాజకీయంగా ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అయితే గత నేల చివరిలో నాలుగు రోజుల పాటు విశాఖలో ఉన్నారు ఆయన జనసేన పార్టీ సమావేశాలను నిర్వహించారు బహిరంగ సభతో ఆయన విశాఖ జనాలను పలకరించారు. తిరిగి పవన్ కళ్యాణ్ ఈ నెల 5న విశాఖ వెళ్లారు ఆయన అల్లూరి జిల్లా అరకులోని గిరిన ప్రాంతాలలో పర్యటన చేస్తున్నారు. ఆదివాసీల పండుగలో ఆయన పాల్గొంటారు అని అంటున్నారు. నారా లోకేష్ కూడా గత నెలలో మూడు రోజుల పాటు విశాఖలో ఉంటూ స్థానికంగా ప్రభుత్వ ప్రైవేటు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆయన ఢిల్లీ పర్యటన తరువాత వచ్చే వారంలో విశాఖకు వస్తారని అంటున్నారు. కూటమిలోని ముగ్గురు అగ్ర నాయకులు విశాఖతో పాటు ఉత్తరాంధ్ర మీద దృష్టి పెట్టడానికి కారణం ఈ ప్రాంతాన్ని తాము విస్మరించడం లేదని బలంగా చెప్పడానికే అని అంటున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో అమరావతి జపం చేశారని ఉత్తరాంధ్రని విస్మరించారని విమర్శలు ఉన్నాయి. దానిని వైసీపీ కూడా హైలెట్ చేసింది. దాంతో 2019 ఎన్నికల్లో టీడీపీ బాగా దెబ్బ తిన్నది. వైసీపీ అధికారంలోకి వచ్చాక రాజధాని విశాఖ అని ప్రకటించింది కానీ అమలు



చేయలేకపోయింది. విశాఖ వాసులతో పాటు ఉత్తరాంధ్ర ప్రజలు రాజధాని అమరావతిగా ఉండడానికి సమ్మతి తెలిపినా తమ ప్రాంతం కూడా అభివృద్ధి చెందాలని తీవ్రంగా కోరుకుంటున్నారు. ఈ విషయంలో ఎలాంటి రాజీ అయితే లేదని అంటున్నారు. ఇపుడు చూస్తే అమరావతి చుట్టూనే కూటమి ప్రభుత్వం ఆలోచనలు ఎక్కువగా తిరుగుతున్నాయని వైసీపీ విమర్శిస్తోంది. తాజాగా వైసీపీ మాజీ మంత్రి గుడివాడ అమరనాథ్ మీడియాతో మాట్లాడుతూ విశాఖలో ఈవెంట్లు అమరవతిలో పేమెంట్లు అని హాట్ కామెంట్స్ చేశారు. విశాఖను కేవలం వాడుకుని వదిలేస్తున్నారు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బహుశా ఇలాంటి విమర్శలు కూడా కూటమిని ఆలోచనల్లో పడవేసి ఉంటాయని అంటున్నారు అందుకే ఉత్తరాంధ్రాను తాము ఎంతగానో అభివృద్ధి చేస్తున్నామని చెప్పడానికి వరసగా పర్యటనలు చేయడమే కాకుండా ఎవరో ఒకరు తరచూ అధికారిక పర్యటనలతో ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా జనాలలో ఉండేలా చేసుకుంటున్నారు అని అంటున్నారు. అయితే మాటలు ప్రకటనలు ఎంత ఘనంగా ఉన్నా అభివృద్ధి కూడా అంతే గంభీరంగా సాగితేనే ఫలితం ఉంటుంది అని అంటున్నారు.

# కొత్త పాలసీలు అక్కరకు వచ్చేనా

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో పెట్టుబడుల కోసం అనేక ప్రయత్నాలు చేస్తుంది. ఉపాధి అవకాశాలు పెంచడమే కాకుండా, నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపాలన్న ఉద్దేశ్యంతో పరిశ్రమలకు బంపర్ ఆఫర్ ఇస్తుంది. పారిశ్రామికాభివృద్ధి కోసం విన్నూత్న నిర్ణయాలను తీసుకుంటుంది. ప్రపంచ ప్రఖ్యాత ఐటీ కంపెనీలను రాష్ట్రానికి తీసుకు వచ్చేందుకు భూములకు తక్కువ ధరకు ఇచ్చేందుకు కూడా సిద్ధపడింది. దీని వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తే తలసరి ఆదాయం పెరిగే అవకాశముందని అంచనా వేసి సరికొత్త విధానాన్ని ప్రకటించింది. ఈ విధానం కింద ఎకరా భూమిని కేవలం 99 పైసల నామమాత్రపు లీజు ధరకు కేటాయించనున్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం ఆశిస్తోంది. .. ప్రభుత్వం తెచ్చిన 'టెక్‌హబ్ పాలసీ 4.0' ప్రకారం, విశాఖపట్నం, అమరావతి, తిరుపతి నగరాల్లో భూములు కేటాయించనున్నారు. ఫార్చ్యూన్-500, ఫోర్బ్స్ గ్లోబల్ జాబితాలో ఉన్న పెద్ద ఐటీ సంస్థలు మాత్రమే ఈ పథకానికి అర్హులుగా పేర్కొనడంతో బడా కంపెనీలను



ఆకట్టుకునే ప్రయత్నమని చెప్పక తప్పదు. కంపెనీలు మూడేళ్లలో కనీసం మూడు ఉద్యోగాలు సృష్టించాలన్నది ప్రభుత్వం విధించిన ప్రధాన షరతు. బెంగళూరు, హైదరాబాద్ వంటి ఐటీ నగరాలతో పోటీపడి, రాష్ట్రాన్ని ఒక ప్రధాన టెక్ హబ్‌గా మార్చాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలకు భూములు కేటాయించారు. మరికొన్ని ప్రముఖ కంపెనీలు కూడా క్యూ కట్టే అవకాశముందన్న అంచనాలు వినపడుతున్నాయి.కేబినెట్ ఆమోదం పారిశ్రామికవేత్తలను ఆకర్షించడమే కాకుండా... ఈ పథకం చూడటానికి పారిశ్రామికవేత్తలకు ఆకర్షణ కోసమే కాకుండా ఉపాధి అవకాశాలు పెరిగి నిరుద్యోగ శాతం తగ్గించేందుకు ఉపయోగపడుతుందని భావించి కొత్త పాలసీని ప్రకటించారు. భూములు కారు చౌకగా ఇస్తున్నందున భూముల కోసమని కాకుండా, తమ కంపెనీ విస్తరణ కోసమయినా రాష్ట్రానికి వస్తారని కూటమి ప్రభుత్వం ఆశగా ఉంది. 2014లో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత వెనకబడిన ప్రాంతమైన అనంతపురం జిల్లాలో కియా పరిశ్రమను తేవడంతో ఆయన పేరు రాష్ట్ర వ్యాప్తంగా మారుమోగింది. మొన్నటి ఎన్నికల సమయంలో అది కూడా ఆయన గెలుపునకు తోడ్పడింది. ఇప్పుడు అదే విధంగా తక్కువ ధరకు భూములిచ్చైనా భారీ పరిశ్రమలను తెచ్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుంది. చంద్రబాబు సర్కార్ చేస్తున్న ఈ ప్రయత్నం ఫలిస్తే మరొకసారి విజయానికి దగ్గరగా వెళతామన్న నమ్మకంతో పార్టీ నేతలున్నారు.

## రాష్ట్రాభివృద్ధికి సహకారం అందించండి

-మొదటిపేజీ తరువాయి

విజ్ఞప్తి చేశారు. విద్యాప్రమాణాల మెరుగుదలకు రాష్ట్ర విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేస్తున్నామని.. ఉన్నతవిద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు సహకారం అందించాలని కోరారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 15నెలలుగా కేంద్రం సహకారంతో పలు సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తున్నామని చెప్పారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశంలోని కోట్లాది పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించిన ప్రధాని మోదీకి మంత్రి లోకేశ్ కతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో గత కొంతకాలంగా నెలకొన్న వివిధ పరిణామాలను ఆయన వివరించారు. ప్రధాని స్పందిస్తూ.. రాష్ట్రాభివద్ధికి అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు. యోగాంధ్ర నిర్వహణపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను ఈ సందర్భంగా ప్రధానికి లోకేశ్ బహూకరించారు.

## మధ్యవర్తిత్వంతో సత్వర న్యాయం

-మొదటిపేజీ తరువాయి

సంతోషదాయకం. ప్రజాస్వామ్యంలో భారతీయ న్యాయవ్యవస్థ ఓ మూల స్తంభం. రాజ్యాంగపరమైన హక్కుల్ని, చట్టాన్ని కాపాడే అత్యంత కీలకమైన వ్యవస్థ. నిబద్ధతకు, నిష్పాక్షికతకు, పారదర్శకతకు పెట్టింది పేరు. కొన్ని సమయాల్లో కాస్త ఆలస్యమైనా న్యాయం దక్కుతుందనే నమ్మకం ప్రతీ పౌరుడికీ ఉంది. భారత్ అత్యంత వేగంగా సంస్కరణల్ని అమలు చేస్తోంది. గత ఏడాదిగా ఏపీలో వంద బిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తున్నాయి. ప్రతిష్టాత్మక సంస్థలు తమ కార్యకలాపాలు ఏర్పాటు చేస్తున్నాయి. కంపెనీలు, వ్యవస్థలు వస్తున్న నేపథ్యంలో వివాదాల పరిష్కారానికి మీడియేషన్ లాంటి ప్రత్యామ్నాయ న్యాయ వ్యవస్థలు అందుబాటులోకి రావాలి. ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ సిస్టం రావాలి. సులభంగా ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు టెక్నాలజీని కూడా అందిపుచ్చుకోవాలి.' అని అన్నారు. విశాఖలో ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ ఎకో సిస్టం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. పెరిగిపోతున్న వివాదాలు, కేసుల పరిష్కారానికి కొత్తగా కోర్టులు ఏర్పాటు చేయటంతో పాటు మీడియేషన్, ఆర్బిట్రేషన్ కు కొత్త వ్యవస్థలు రావాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికీ చాలా మంది పౌరులు కేసులు దాఖలు చేసి కోర్టులకు వెళ్లటం అవమానంగా భావిస్తారని దీన్ని మీడియేషన్ ప్రక్రియ చక్కని పరిష్కారమని అన్నారు. దేశం అమలు చేస్తున్న సంస్కరణలు, కొత్త వ్యవస్థలు అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో వివాదాలు తగ్గించుకోవటమే ఆర్థిక వ్యవస్థకు కీలకం అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. దానికి అనుగుణంగా వివాదాల పరిష్కారానికి ప్రత్యామ్నాయ వ్యవస్థలను రూపోందించుకోవాల్సి ఉందన్నారు. ఈజ్ ఆఫ్ జస్టిస్ ప్రక్రియలో భాగంగా వర్చువల్ హియరింగ్స్, ఈ%-%ఫైలింగ్, మొబైల్ అప్‌డేట్స్ లాంటి సాంకేతికతను అమలు చేయాల్సి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ పీఎస్ నరసింహ, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ఇతర న్యాయమూర్తులు, న్యాయ నిపుణులు హాజరయ్యారు.

## ఆందోళన వద్దు..

-మొదటిపేజీ తరువాయి

అందించాలని కలెక్టర్లను ఆదేశించారు. క్రిష్ణా, బాపట్ల, కడప జిల్లాల్లో సమస్యలు ఎక్కువగా ఉన్నందున కలెక్టర్లు త్వరితగతిన స్పందించి పరిష్కరించాలన్నారు. నిల్వలు ఎక్కువున్న ప్రాంతాల నుండి డిమాండ్ ఉన్న ప్రాంతాలకు యూరియా సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, రవాణా ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. రబీ సీజన్ కోసం 9.5 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను ఇప్పటికే రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. గంగవరం, కాకినాడ పోర్టుల నుండి రాష్ట్రానికి రావాల్సిన 53 వేల మెట్రిక్ టన్నుల యూరియా సమయానికి చేరుకునేలా రాష్ట్ర అధికారులు, పోర్ట్ అధికారులు, రైల్వే అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. సోషల్ మీడియా, వార్తా పత్రికల్లో వచ్చే తప్పుడు కథనాలపై వెంటనే స్పందించాలని, ప్రతిరోజూ వాస్తవాలు, యూరియా నిల్వల పరిస్థితిపై మీడియాకు కలెక్టర్లు వివరణ ఇవ్వాలని సూచించారు. యూరియా సరఫరాపై డయల్ యూవర్ కలెక్టర్ అనే కార్యక్రమానికి ప్రారంభించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షాను మంత్రి అభినందించారు. పలు చోట్ల మన గ్రోమోరు దగ్గర ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో ప్రత్యేక షాపులు ఏర్పాటు చేసి రైతులకు యూరియా అందేలా కలెక్టర్లు చొరవ చూపాలని మంత్రి ఆదేశించారు. జిల్లాల వారిగా యూరియా నిల్వలపై ప్రత్యేక దష్టి పెడితే ఒక అంచనాకు వస్తామని, రైతులకు సులువుగా పంపిణీ చేసేందుకు అడ్డంకులు తొలుగుతాయన్నారు. మండలాల వారిగా ప్రత్యేక బందాలను ఏర్పాటు చేసి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, రాబోవు 10 రోజుల వరకు కలెక్టర్లు యూరియా పంపిణీ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. అవరమైతే టోకెన్ పద్ధతిలో యూరియా పంపిణీ చేసేందుకు ప్రణాళిక సిద్దం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో యూరియా పంపిణీ కి సంబంధించి సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్ తయారుచేసి వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిపారటట్మంట్ పర్యవేక్షిస్తుందని ఈ.ఓ స్పెషల్ సీఎస్ రాజశేఖర్ మంత్రికి తెలిపారు. ఈ టెలికాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఈ.ఓ స్పెషల్ సీఎస్ రాజశేఖర్ , వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు, క్రిష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా, శ్రీకాకుళం జిల్లా స్వప్నిల్ దినకర్ పుడ్నకర్, బాపట్ల జిల్లా కలెక్టర్ మురళి, విజయనగరం జిల్లా కలెక్టర్ అంబేద్కర్, కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్, ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్ పాల్గొన్నారు.

## ఆందోళన వద్దు..

-మొదటిపేజీ తరువాయి

అందించాలని కలెక్టర్లను ఆదేశించారు. క్రిష్ణా, బాపట్ల, కడప జిల్లాల్లో సమస్యలు ఎక్కువగా ఉన్నందున కలెక్టర్లు త్వరితగతిన స్పందించి పరిష్కరించాలన్నారు. నిల్వలు ఎక్కువున్న ప్రాంతాల నుండి డిమాండ్ ఉన్న ప్రాంతాలకు యూరియా సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, రవాణా ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. రబీ సీజన్ కోసం 9.5 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను ఇప్పటికే రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. గంగవరం, కాకినాడ పోర్టుల నుండి రాష్ట్రానికి రావాల్సిన 53 వేల మెట్రిక్ టన్నుల యూరియా సమయానికి చేరుకునేలా రాష్ట్ర అధికారులు, పోర్ట్ అధికారులు, రైల్వే అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. సోషల్ మీడియా, వార్తా పత్రికల్లో వచ్చే తప్పుడు కథనాలపై వెంటనే స్పందించాలని, ప్రతిరోజూ వాస్తవాలు, యూరియా నిల్వల పరిస్థితిపై మీడియాకు కలెక్టర్లు వివరణ ఇవ్వాలని సూచించారు. యూరియా సరఫరాపై డయల్ యూవర్ కలెక్టర్ అనే కార్యక్రమానికి ప్రారంభించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షాను మంత్రి అభినందించారు. పలు చోట్ల మన గ్రోమోరు దగ్గర ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో ప్రత్యేక షాపులు ఏర్పాటు చేసి రైతులకు యూరియా అందేలా కలెక్టర్లు చొరవ చూపాలని మంత్రి ఆదేశించారు. జిల్లాల వారిగా యూరియా నిల్వలపై ప్రత్యేక దష్టి పెడితే ఒక అంచనాకు వస్తామని, రైతులకు సులువుగా పంపిణీ చేసేందుకు అడ్డంకులు తొలుగుతాయన్నారు. మండలాల వారిగా ప్రత్యేక బందాలను ఏర్పాటు చేసి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, రాబోవు 10 రోజుల వరకు కలెక్టర్లు యూరియా పంపిణీ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. అవరమైతే టోకెన్ పద్ధతిలో యూరియా పంపిణీ చేసేందుకు ప్రణాళిక సిద్దం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో యూరియా పంపిణీ కి సంబంధించి సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్ తయారుచేసి వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిపారటట్మంట్ పర్యవేక్షిస్తుందని ఈ.ఓ స్పెషల్ సీఎస్ రాజశేఖర్ మంత్రికి తెలిపారు. ఈ టెలికాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఈ.ఓ స్పెషల్ సీఎస్ రాజశేఖర్ , వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు, క్రిష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా, శ్రీకాకుళం జిల్లా స్వప్నిల్ దినకర్ పుడ్నకర్, బాపట్ల జిల్లా కలెక్టర్ మురళి, విజయనగరం జిల్లా కలెక్టర్ అంబేద్కర్, కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్, ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్ పాల్గొన్నారు.

# పలువురు ఉపాధ్యాయులను సన్మానించిన మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం

- ఉత్తమ సమాజాన్ని నిర్మించే బాధ్యత ఉపాధ్యాయులదే
- సర్వేపల్లి స్ఫూర్తి, ఆశయాలు అనుచరిద్దాం

**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 05:** సమ సమాజ నిర్మాణ స్థాపన ఉపాధ్యాయులతోనే సాధ్యమని, వారి కృషితోనే మెరుగైన దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, ఆ కోవలో ఎనలేని సేవలు అందించిన మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు చిర స్మరణీయమని కూటమి పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం అన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రామచంద్రపురం పట్టణంలోని ఉమ్మడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం టీచర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా దుస్సాలువాలతో ఘనంగా సన్మానించి, స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలియజేసి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ సమాజానికి చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మెరుగైన సమాజ నిర్మాణం కోసం, భావితరాల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలన్నారు. దేశ చరిత్రలో సర్వేపల్లి చిరస్మరణీయుడుగా నిలిచి పోయారని కొనియాడారు. ఉపాధ్యాయునిగా ఆయన దేశానికి చేసిన సేవలు అమూల్యమని కీర్తించారు. సర్వేపల్లి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎస్ కే పి పి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్ మాట్లాడుతూ నేటితరం ఉపాధ్యాయుల పట్ల కొంచం చులకన భావంతో చూసే సందర్భాలు అక్కడక్కడ కనిపిస్తున్నాయని అన్నారు. టీచర్లపై ఉన్న గౌరవం, మక్కువతో ఉపాధ్యాయులను గౌరవించి సన్మానించడం పట్ల మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం, కూటమి పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ మెరుగైన విద్యా బోధనకు, మెరుగైన సమాజం కోసం తమ వంతు పాత్ర పోషిస్తామని ముక్తకంఠంతో వెల్లడించారు. టీచర్స్ పట్ల, విద్యా వ్యవస్థ పట్ల మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం చూపిస్తున్న ఆసక్తి, సహకారం, తోడ్పాటు పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, పట్టణ అధ్యక్షులు వుండవిల్లి శివ, కడియాల రాఘవన్, చందమామ వాసు, కంచుమర్తి బాబురావు, మేడిశెట్టి సూర్యనారాయణ, ఎంఈఓ లు తాడి వీర రాఘవరెడ్డి, ఏ నాగరాజు, పలువురు ఉపాధ్యాయులు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తూర్పు గోదావరి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, మంత్రులు, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 05:** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాజమండ్రి శ్రీ వెంకటేశ్వర ఆనం కళాకేంద్రం వేదికగా తూర్పు గోదావరి జిల్లాలో 87 మంది ఉపాధ్యాయులకు ప్రతిష్ఠాత్మకమైన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా వేడుకగా నిర్వహించడం జరిగింది. ఈ అవార్డులు విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయని విద్యారంగంలో ప్రగతి సాధించిన ఉపాధ్యాయుల కృషిని గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తరపున జిల్లా యంత్రాంగం చేపట్టిన చిరు సత్కారమని ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తో పాటు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ పదవి నుంచి రాష్ట్రపతిగా నియమితులైన తర్వాత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వ్యక్తిత్వం వికాసం, నైపుణ్యం నిర్మాణం జరగాలని చెప్పడం జరిగింది. ఆ స్థితికి విద్యార్థులను తీసుకువెళ్లాలంటే తల్లిదండ్రులను, గురువులను మార్గదర్శకులుగా తీసుకోవాలని. ఆ విధంగా బావి భారత పౌరులను తీర్చిదిద్దే శక్తి తల్లిదండ్రులకు, గురువులకు మాత్రమే ఉందన్నారు. అనపర్తి నియోజకవర్గపరిధిలో మండలాలు వారీగా అవార్డుల







గ్రహీతల వివరాల్లోకి వెళితే అనపర్తి మండలంలో ZPHS (బాలురు) – హెడ్మాస్టర్ – పి. వెంకట రెడ్డి, ZPHS పులుగుర్త – హెడ్మాస్టర్ – కె. సీతా మహాలక్ష్మి, జెడ్పీ HS పేరా రామ చంద్రపురం SA(BS) వి. పద్మ శ్రీ, MPPS ఎస్. స్ట్రీట్ కుతుకులూరు - SGT - కండికట్ల లూథర్ పాల్, బిక్కవోలు మండలంలో SPPPR ZPHS పందలపాక – SA(BS) - డి. యువరాజా రెడ్డి, ZPHS మేళ్లూరు - SA(ENG) - ఎం.డి. తాలిబ్ రసూల్ షరీఫ్, ZPHS ఇల్లపల్లి - SA(BS) - ఎం. శారద జ్యోతి, MPPS తుమ్మలపల్లి - SGT - ఎస్.ఎస్.వి. రామారెడ్డి, రంగంపేట మండలంలో SMSC ZPHS జి. దొంతమూరు - SA(ENG) - పి. కృష్ణ మోహన్, SVSM ZPHS రంగంపేట – SA(ENG) - డా. వి. చారిస్టియన్ జాకబ్, MPPS రామకృష్ణపురం - SGT - ఆర్. వెంకటేశ్వర రావు, MPPS సింగంపల్లి - SGT - సిహెచ్.ఎస్ గౌతమ్ కృష్ణ, ZPHS వడిసలేరు - SA%(ఇంగ్లీష్) – జి. హిందుమతి లకు ఉత్తమ అధ్యాపకులకు ప్రశంసాపత్రాలను అందజేసిన వారిలో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ శ్రీమతి పి. ప్రశాంతి, రాష్ట్ర పర్యాటక & టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్, అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే శ్రీ ఆదిరెడ్డి శ్రీనివాస్ , శాసన మండలి సభ్యులు శ్రీ సోము వీర్రాజు లు ఉన్నారు.

## అరాచక శక్తులకు ధర్మవరం లో చోటు లేదు - మంత్రి సత్యకుమార్ యాదవ్ కఠిన హెచ్చరిక

- హత్య ఘటనపై మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆగ్రహం – పోలీసులకు కఠిన ఆదేశాలు
- ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తప్పవు – మంత్రి సత్యకుమార్
- ప్రజల భద్రతకు ఎటువంటి రాజీ లేదు – మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టమైన హెచ్చరిక
- హత్య కేసుతో పట్టణంలో కలకలం – మంత్రి ఆగ్రహం, పోలీసులకు కఠిన ఆదేశాలు




**అంకుశం న్యూస్ ధర్మవరం, సెప్టెంబర్ 5:** ధర్మవరం పట్టణంలో గురువారం సాయంత్రం చోటుచేసుకున్న ఘోర హత్యా ఘటన స్థానికంగా కలకలం రేపింది. కేతిరెడ్డి కాలనీకి చెందిన తలారి లోకేంద్ర (మృతుడు), అనేక క్రిమినల్ కేసుల్లో నిందితుడిగా, ధర్మవరం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్‌గా నమోదు అయ్యాడు. అతని మీద గతంలో ఒక మహిళా హత్య కేసుతో పాటు మరొక హత్య కేసు సహా పలు క్రిమినల్ కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ రోజు జరిగిన ఘటనలో, గతంలో లోకేంద్ర చేతిలో ప్రాణాలు కోల్పోయిన శ్రీనివాసులరెడ్డి కుమారుడు బాలకృష్ణరెడ్డి, ప్రతీకారం తీర్చుకోవాలనే ఉద్దేశ్యంతో లోకేంద్రపై దాడి చేసి హత్య చేసినట్లు ప్రాథమిక సమాచారం. ఘటన చోటుచేసుకున్న వెంటనే మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం, ఈ విషయం పై వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి మరియు పోలీస్ ఉన్నతాధికారులకు సమాచారం అందజేశారు. ఈ ఘోర ఘటనపై మంత్రి సత్య కుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మవరం పట్టణంలో అరాచక శక్తులకు అస్సలు చోటు ఇవ్వబోమని మంత్రి స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు మరల జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ధర్మవరం పోలీస్ అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రజల భద్రతకు విఘాతం కలిగించే ఎవరికైనా ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. ధర్మవరం పట్టణ ప్రజల్లో ఈ ఘటన ఆందోళన కలిగించినప్పటికీ, పోలీస్ అధికారులు తక్షణమే రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటన వెనుక ఎవరు ఉన్నా వారిని వదిలిపెట్టబోమని, పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి నిజానిజాలు వెలికితీస్తామని పోలీసులు హామీ ఇచ్చారు.

## దేశం మొదటి ఉపాధ్యాయరాలు సావిత్రి బాయి పూలే పేరు తో ఉపాధ్యాయ దినోత్సవం జరపాలి.

- దేశం లో సావిత్రి బాయి పూలే పేరు తో అవార్డు ప్రకటించాలని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు, డా.పోతుల నాగరాజు .

**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 5:** దేశంలో మొదటి పంతులమ్మ సావిత్రి బాయి పూలే గారు, దేశంలో మొదటి సారిగా సూద్రులకు, అతి సూద్రులకు, మహిళ లకు చదువు నేర్పించ డానికి త్యాగం చేసిన మహనీయు రాలు, మనువాద సిద్ధాంతం ప్రకారం చదువుకు దూరంగా ఉన్న ప్రజలకు చదువు నేర్పిన గొప్ప సంఘ సంస్కర్త ఇలా ఎన్నో త్యాగాలు చేసి ఈ దేశంలో ఉన్న ప్రజలకు పాఠశాలలు ఏర్పాటు చేసిన మహనీయులు సావిత్రి బాయి పూలే. ఇన్ని త్యాగాలు చేసిన సావిత్రి బాయి పూలే గారి సేవలు ఆధునిక సమాజం కు తెలియ చేయవలసిన బాధ్యత ప్రభుత్వాలాది, ఆ సమాజంది. అందుకే రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (RPS) రిజర్వేషన్ల ఎంప్లాయిస్ ఫెడరేషన్ (REF) వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు గారు విజ్ఞప్తి చేయడం ఏమిటీ అంటే, దేశంలో ఉపాధ్యాయ దినోత్సవం ను, సావిత్రి బాయి పూలే పేరు తో నిర్వహించడానికి, నిర్ణయం తీసుకోవాలని, ప్రతి సంవత్సరం సావిత్రి బాయి పూలే పేరుతో ఉత్తమ ప్రతిభ కనపరచిన ఉపాధ్యాయులకు, అవార్డ్స్ ఇవ్వాలని, వీరి సేవల కు గుర్తుగా పూలే




దంపతులకు "భారత రత్న " బిరుదు ను ప్రధానం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ సందర్భంగా దేశం ప్రజలకు, వారి పిల్లలకు బోధన అందిస్తున్న ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియ చేస్తున్నాము.

## నేత్రదానంపై ప్రజలకు అవగాహన కల్పించండి..

రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి డా.ఎస్. నరసింహులు




**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 5:** నేత్రదానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి డా. ఎస్. నర్సింలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులకు, కార్యాలయ సిబ్బందికి నేత్రదానంపై, నేత్రదాన పక్షోత్సవాలు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. అనంతరం కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం డాక్టర్ నరసింహులు మాట్లాడుతూ వ్యక్తి చనిపోయిన 6 గంటలలోపు రక్త బంధవులు దగ్గరలోని నేత్ర నిధికి గాని, కళ్ళు సేకరించే కేంద్రానికి గాని, స్వచ్ఛంద సంస్థల వారికి గాని సమాచారాన్ని అందించాలని తెలిపారు. స్వీకరించిన కళ్ళను అవసరమైన వారికి ఉచితంగా అమర్చడం జరుగుతుందన్నారు. ఈ పక్షోత్సవాలు ఆగస్టు 25వ తేదీ నుండి సెప్టెంబర్ 8వ తేదీ వరకు నిర్వహిస్తారని తెలిపారు.నేత్ర దానానికి అన్ని వయసుల వారు అర్హులేనని తెలిపారు. చక్కెర వ్యాధిగ్రస్తులు, కంటి శుక్లాం ఆపరేషన్ చేయించుకున్న వారు కూడా కళ్ళు దానము చేయవచ్చునని తెలిపారు. తదుపరి నేత్రదానంపై ఎన్నో విషయాలను వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ మాధవి, రోటరీ క్లబ్ అధ్యక్షులు నాగభూషణం సంక్షేమ జిల్లా కన్వీనర్ పవన్ కుమార్, రెడ్ క్రాస్ కార్నియా రిటీవల్ టెక్నీషియన్ రాఘవేంద్ర, రోటరీ క్లబ్, రెడ్ క్రాస్, సంక్షేమ, ఇతర సేవా ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

## ధర్మవరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 5:** లయన్స్ క్లబ్ ధర్మవరం 5-9-25 న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతి జన్మ దినోత్సవాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ధర్మవరం నందు గౌరవ లయన్స్ అధ్యక్షులు పిట్టా వెంకటస్వామి లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఏ రమేష్ బాబు సెక్రటరీ నాగేంద్ర ట్రెజరర్ కే వెంకటేష్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఉపాధ్యాయ దినోత్సవ ప్రాధాన్యతను తెలియజేస్తూ ప్రతి ఉపాధ్యాయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ గారికి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత విలువల కలిగిన ఉపాధ్యాయులుగా రాణించాలని లయన్ గూడూరు మోహన్ దాస్ కోరారు ఈ కార్యక్రమంలో జోనల్ చైర్మన్ లయన్ వేణుగోపాలచార్యులు శివప్రసాద్ చందా నాగరాజు ఎం వెంకట పార్థసారథి శివ కృష్ణ గారు ఉపాధ్యాయ ఆలోచన తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యాపరంగా 30 సంవత్సర సేవలందించి ఎందరో ఉన్నత శిఖరాలకు చేర్చిన ఉపాధ్యాయులైన శ్రీ విశ్వరూప్ గారు శ్రీ సుధాకర గారు శ్రీ ఏ ఓబులేష్ గారు మరియు శ్రీ జి గోవింద్ గార్లను లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు సన్మాన గ్రహీతలు లయన్స్ క్లబ్ గుర్తించి సన్మానించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు

## రాష్ట్రంలో యూరియా కొరతపై రైతులతో కలిసి సెప్టెంబర్ 9న వైయస్ఆర్‌సీపీ పోరాటానికి సిద్ధం

- ఎన్నికల ముందు వాగ్దానాలు - తర్వాత మోసాలు
- యూరియా సరఫరా లేదు - ఇన్సూరెన్స్ సొమ్ములు రాకపోవడం




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 05:** వైయస్ జగన్ పిలుపు తో ఈనెల 9వ తేదీన తూర్పుగోదావరి జిల్లా ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేయడం తో పాటు రాష్ట్రంలో యూరియా కొరతపై కూటమి ప్రభుత్వ అసమర్థతను నిలదీస్తూ, రైతులతో కలిసి సెప్టెంబర్ 9వ తేదీన నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు కేంద్ర సహాయం లేకుండానే సంవత్సరానికి 20,000 ఇస్తానని చెప్పినా, మొదటి ఏడాది రైతు భరోసా ఎగ్గొట్టడంతోబీ రెండో ఏడాది రైతు భరోసా కింద ఇవ్వాల్సిన 40,000లో కేవలం 5,000 మాత్రమే ఇచ్చారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట నష్టం, ఇన్సూరెన్స్ సొమ్ములు, యూరియా ఎరువుల సరఫరా వంటి కీలక అంశాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ పరిస్థితులపై వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, సెప్టెంబర్ 9వ తేదీ మంగళవారం నాడు తూర్పుగోదావరి జిల్లా ఆర్డీఓ కార్యాలయంలో రైతులతో కలిసి వినతిపత్రం అందజేయనున్నట్టు తెలిపారు. అనపర్తి నియోజకవర్గ రైతులు,రైతు సంఘాలు పాల్గొని, ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలో భాగం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## అనంతలో 10న చంద్రబాబు పర్యటన

ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్ లలో ఏర్పాట్ల పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ఎస్పీ జగదీష్





**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 5:** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో ఈ నెల 10వ తారీఖున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటించనున్నారు ఎందుకోసం జిల్లా అధికార యంత్రాంగము తెలుగుదేశం పార్టీ భారీ బహిరంగ సభకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారురాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటన నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం నగరంలోని అనంతపురం - బెంగుళూరు జాతీయ రహదారిలో టాటా మోటార్స్ ఎదురుగానున్న స్థలంలో ఏర్పాటు చేస్తున్న రెండు హెలిప్యాడ్ లలో ఏర్పాట్లను ఎమ్మెల్సీ, ముఖ్యమంత్రి పర్యటన కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, , జిల్లా ఎస్పీ పి.జగదీష్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, తదితరులు పరిశీలించారు.లి ఈ సందర్భంగా మ్యాప్ ద్వారా హెలిప్యాడ్ లలో చేపడుతున్న ఏర్పాట్లను అడిగి తెలుసుకుని వారు పలు సూచనలు జారీచేశారు. హెలిప్యాడ్ లలో చుట్టూ రేకుల షెడ్స్ తొలగించాలి.. ఇంకొక లేయర్ మట్టి వేసి రోల్ చేసి ఎక్కువ వాటరింగ్ చేయాలని సూచించారు. శనివారం పూర్తిస్థాయిలో పనులు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవ నాయుడు, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, ఈఈ రాజగోపాల్, డిఈ కాటమయ్య, తహసిల్దార్ హరికుమార్, మండల సర్వేయర్ రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,
- : కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధిని ప్రోత్సహిస్తోంది
- : అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వేంకటేశ్వర ప్రసాద్





**అంకుశం న్యూస్అనంతపురం, సెప్టెంబర్ 05 :** - ఎంతో పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిని చేస్తున్న ఉపాధ్యాయులు అందరికీ సెల్యూట్ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పేర్కొన్నారు. అనంతపురం నగరంలో ఉన్న ఆర్ట్స్ కళాశాలలోని డ్రామా హాల్ లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం - 2025 సందర్భంగా నిర్వహించిన గురు పూజోత్సవం కార్యక్రమం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వేంకటేశ్వర ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించగా.. కార్యక్రమంలో జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, , తదితరులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే, జడ్పీ చైర్పర్సన్, జిల్లా కలెక్టర్, తదితరులు పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, గురు పూజోత్సవం కార్యక్రమంలో పాల్గొనడం, ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తాను జిల్లాలో సుమారు 100 గ్రామాలు తిరిగి ఉంటానని, ఎంతో మారుమూల గ్రామాల్లో కూడా ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారని, అందరికీ వందనాలు తెలుపుతూ, ఎన్నికల నిర్వహణలో ఎంతో మంచి సేవలు చేశారని కొనియాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రిఫార్మ్స్, రేషనలైజేషన్, యుడైస్, బడిబయట ఉన్న బడి ఈడు పిల్లలు అందరినీ బడిలో చేర్చే కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని, ప్రతి పిల్లలను బడిలో ఉండాలని చేసే కృషికి మీరందరూ యోధులుగా, సైనికులుగా పనిచేస్తున్నారని, ఉపాధ్యాయులు అందరికీ అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని, ఈ కార్యక్రమంలో అందరూ కలిసి కట్టుగా కృషి చేద్దామని తెలిపారు. ఏదైనా ఒక ప్రొఫెషన్ కోర్సు వారు అదే విభాగంలో నిష్ణాతులు చేస్తారని, అదే ఉపాధ్యాయులు ఐతే డాక్టర్లు, ఇంజనీర్లు, సైంటిస్టులు, రాజకీయ నాయకులు తదితరులను తయారు చేస్తారని, ఎంతో పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని తెలిపారు. రేషనలైజేషన్ మన జిల్లాలో చక్కగా చేశారని కొనియాడారు. కలెక్టర్ గా తాను తొందర్లోనే స్కిల్ డెవలప్మెంట్ అధికారితో కలిసి కార్యాలయ పని వేళల అనంతరం ఔత్సాహిక జాబ్ ఆస్పిరెంట్స్ కు మార్గదర్శనం కొరకు ఒక గంట జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తానని, అందులో గ్రామీణ ప్రాంతం నుండి కూడా ఎవరైనా పాల్గొనవచ్చని, అక్కడ అడిగే ప్రశ్నలు, జవాబులను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వీడియోలు తయారు చేస్తామని, తద్వారా ఒక పుస్తకాన్ని విడుదల చేస్తానని తెలిపారు. విద్యారంగంలో మరిన్ని మంచి మార్పులు తీసుకువచ్చేందుకు కృషి చేయాలన్నారు.

- ఈ సందర్భంగా జడ్పీ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం సంతోషమన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పుతూ విజ్ఞానాన్ని పెంపొందిస్తున్న గురువులు ఎంతో గొప్పవారని, ఉపాధ్యాయులకు సమాజంలో గొప్ప స్థానం ఉందని, వారు ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు. ఉత్తమ అవార్డులు పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.
- లిఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వేంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ పూర్వజన్మ సుకృతం ఉంటేకానీ టీచర్ బాధ్యత దొరకదని, దీనితో ఎంతోమంది గొప్ప గొప్పవారిని తీర్చిదిద్దే అవకాశం ఉంటుందన్నారు. కలెక్టర్ ను కానీ, ప్రజా ప్రతినిధులను, అధికారులను తదితర గొప్ప గొప్ప వారిని తీర్చిదిద్దే గొప్ప దేవుళ్ళు ఉపాధ్యాయులు అని పేర్కొన్నారు.
- అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఎమ్మెల్యే, జడ్పీ చైర్పర్సన్, జిల్లా కలెక్టర్ శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ ప్రసాద్ బాబు, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ముస్లింలకు అండగా ఉండాలి





- షా జహూర్ ముసాఫర్ ఖానా కళ్యాణ మండపం నూతన పాలకవర్గం
- నియాయక పత్రం అందజేసిన ఎంపీ కేశినేని శివనాథ్

ప్రెసిడెంట్ గా సయ్యద్ సలీమ్ నియామకం.

**అంకుశం ప్రతినిధి విజయవాడ : సెప్టెంబర్ 5:** పశ్చిమ నియోజకవర్గంలోని షా జహూర్ ముసాఫర్ ఖానా కళ్యాణ మండపం కు కొత్త ఏర్పడిన పాలక వర్గం పేద ముస్లిమ్ కుటుంబాలకు అండగా నిలబడాలని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆకాక్షించారు. షా జహూర్ ముసాఫర్ ఖానా కళ్యాణ మండపం ప్రెసిడెంట్ గా నియమితులైన సయ్యద్ సలీమ్ తో పాటు కమిటీ సభ్యులకి అభినందనలు తెలిపి, రాష్ట్ర ప్రభుత్వం షా జహూర్ ముసాఫర్ ఖానా కళ్యాణ మండపంకు నూతన పాలక వర్గాన్ని నియమిస్తూ జారీ చేసిన జీవో పత్రాన్ని అందజేశారు.
గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో శుక్రవారం రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లాహ్ ఆధ్వర్యంలో జహూర్ ముసాఫర్ ఖానా కళ్యాణ మండపం ప్రెసిడెంట్ సయ్యద్ సలీమ్ కమిటీ సభ్యులతో ఎంపీ కేశినేని శివనాథ్ ను కలిశారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ గా ఎన్నికైన సయ్యద్ సలీమ్ ను ఎంపీ కేశినేని శివనాథ్ శాలువాతో సత్కరించి పూల మొక్క అందజేశారు. షా జహూర్ ముసాఫర్ ఖానా కళ్యాణ మండపంకు నూతనంగా నియమితులైన ప్రెసిడెంట్ సయ్యద్ తో పాటు కమిటీ సభ్యులు షా జహూర్ ముసాఫర్ ఖానా కళ్యాణ మండపం అభివృద్ధికి కృషి చేయటంతో పాటు, ఇక్కడ వివాహాలు జరుపుకునే పేద వారికి అన్ని విధాలుగా తోడ్పాడు అందించాలన్నారు.అనంతరం ప్రెసిడెంట్ సయ్యద్ సలీమ్ కమిటీ తరపున ఎంపీ కేశినేని శివనాథ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నూతన పాలక వర్గంలో ప్రెసిడెంట్ గా సయ్యద్ సలీమ్, మహిళా ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఉత్తమ మెంటార్ టీచర్ అవార్డు అందుకున్న డా. చల్ల కిశోర్ రెడ్డి

**అంకుశం న్యూస్ విజయవాడ సెప్టెంబర్ 5:** వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ప్రొఫెసర్ డా. చల్లా కిశోర్ రెడ్డి, విద్యార్థుల విజయానికి 14 సంవత్సరాలుగా అందిస్తున్న అసాధారణ సేవలకు గాను NITI Aayog మరియు కౌన్సిల్ ఫర్ స్కిల్స్ అండ్ కంపెటెన్సీస్ (CSC India) సంయుక్తంగా ప్రదానం చేసిన జాతీయ స్థాయి ఉత్తమ మెంటార్ టీచర్ అవార్డును అందుకున్నారని వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ కార్యదర్శి & ప్రతినిధి శ్రీ ఎన్. సత్యనారాయణ రెడ్డి తెలియజేశారు. 'బెస్ట్ మెంటార్ ఫర్ స్టూడెంట్స్ సక్సెస్' కేటగిరీలో మొత్తం 206 అభ్యర్థనలు రాగా, ఈ కాటగిరీలో డా. చల్లా కిశోర్ రెడ్డి అవార్డుకు ఎంపిక అయ్యారు.

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం - 2025 సందర్భంగా నిర్వహించిన వేడుకలో ఈ ప్రతిష్టాత్మక అవార్డును సీ-డ్యాక్ అసోసియేట్ డైరెక్టర్, సైంటిస్ట్- ఎఫ్ డా. ఎం. కుమార్ గారు మరియు జేఎన్టీయూ విజయనగరం వైస్ ఛాన్సలర్ డా. డి. రాజ్యలక్ష్మి ప్రదానం చేశారు. ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కోఆర్డినేటర్ గా ఎనిమిదేళ్లు, APSSDC స్పోక్, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ క్లబ్ కోఆర్డినేటర్ వంటి పలు ముఖ్య బాధ్యతలు నిర్వహిస్తూ, అనేక సాంకేతిక అవగాహన కార్యక్రమాలను ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం నిర్వహించారు. ఇంజినీరింగ్ లో పి.హెచ్.డి. తో పాటు సైకాలజీలో ఎం.ఏ. పట్టా పొంది, స్టూడెంట్ కౌన్సిలింగ్ సెంటర్ (SCC) కోఆర్డినేటర్ గా అనేకమంది విద్యార్థుల సమస్యలకు సలహాలు మరియు మార్గదర్శకత్వం అందించారు. ఈ సంవత్సరం CSC India సహకారంతో, 120 మందికి పైగా SC, ST విద్యార్థులను రూ.24,000 విలువ చేసే NIELIT నైపుణ్యాభివృద్ధి కోర్సుల్లో ఉచితంగా నమోదు చేయించారు. అలాగే సేవాభారతి, విజ్ఞానభారతి, ఆర్.ఎస్.ఎస్. వంటి అనేక సామాజిక, శాస్త్రీయ సంస్థల్లో చురుకైన సభ్యునిగా సేవలందిస్తున్నారు. గత నాలుగేళ్లుగా భారతీయ విజ్ఞాన మండలి ఆధ్వర్యంలో నిర్వహించే కౌశల్ మరియు అవిష్కార్ రాష్ట్రస్థాయి కార్యక్రమాలకు రాష్ట్ర కోఆర్డినేటర్గా కీలక పాత్ర పోషించారు.వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ప్రిన్సిపాల్ డా. పి.ఎస్. శ్రీనివాస్, వివిధ విభాగాధిపతులు,



అధ్యాపకులు, విద్యార్థులు డా. కిశోర్ రెడ్డిని హృదయపూర్వకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో మరెన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు అందుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా మిలాద్ - ఉన్ నబి వేడుకలు

**పోరుమామిళ్ల, సెప్టెంబర్ 05(అంకుశం పత్రిక):** మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలో మి లాద్ -ఉన్ నబి పండుగను ముస్లిం సోదరులు శుక్రవారం ఆనందోత్సవాల మధ్య బంధువులు స్నేహితులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. శుభాకాంక్షలు, ప్రార్థనలు, ఊరేగింపులు, విందు భోజనాలు, పేదలకు దాన ధర్మాలు చేయడం, మతపెద్దల బోధనలు వంటి కార్యక్రమాలతో తీరికలేకుండా గడిపారు. మసీదులు, దర్గాలు సుందరంగా ముస్తాబు చేసుకున్నారు. మిలాద్-ఉన్ నబి ప్రజలందరికీ శాంతి, కరుణ, సహనం, మానవతా విలువలను గుర్తుచేస్తుంది. ప్రతి ఒక్కరు సోదర భావం స్నేహభావం ప్రేమతో ఉండాలని మహమ్మద్ ప్రవక్త బోధించడం జరిగింది. అజ్ఞానంతో అరకొర జ్ఞానంతో ఊగిసలాడుతున్న నేటి తరానికి సన్మార్గం చూపిన యోధుడు మహమ్మద్ ప్రవక్త. ఆ మహనీయుడి బోధనలు నేటి తరం ఆచరించగలిగితే ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుంది, ఓ మంచి సమాజం ఆవిష్కృతమవుతుంది.



## పంటలు నష్టపోతే ఆదుకోలేని అసమర్థ ప్రభుత్వమిది

- సాగు విస్తీర్ణం తగ్గినా రైతులకు తప్పని యూరియా కష్టాలు
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి
- రైతు సమస్యలపై ఈనెల 9న ర్యాలీలు, ఆర్డీఓలకు వినతిపత్రాలు అందజేత
- పెద్ద ఎత్తున రైతాంగం తరలిరావాలని అనంత పిలుపు





**అంకుశం న్యూస్ అనంతపురం, సెప్టెంబర్ 5 :** ఏ ముహూర్తంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందో అప్పటి నుంచి రైతాంగం పరిస్థితి అమోమయంగా మారిపోయిందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. విత్తనం నుంచి ఎరువుల వరకు రైతులు పడరాని పాట్లు పడాల్సి వస్తోందన్నారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక రైతుల జీవితాలు అగమ్యగోచరంగా మారిపోయాయన్నారు. రైతుల సంక్షేమం గురించి ఆలోచించే పరిస్థితి లేకుండాపోయిందన్నారు. గత ఏడాది ఖరీఫ్, రబీ సీజన్లలో అతివృష్టి, అనావృష్టితో పంటలు దెబ్బతింటే ఇన్సూరెన్స్, ఇన్పుట్ సబ్సిడీ అందించలేదని తెలిపారు. ఈ ఖరీఫ్లో కూడా పరిస్థితి అలాగే ఉందన్నారు. జూన్ 10వ తేదీ తర్వాత ఆగస్టు 10వ తేదీ వరకు జిల్లాలో వర్షాలు కురవలేదని, ఆదుకోవాల్సిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఖరీఫ్ సీజన్కు ముందు, ఆ తర్వాత ప్రభుత్వాన్ని అప్రమత్తం చేస్తూ రైతుల పరిస్థితి తెలియజేసినా పట్టించుకోలేదని మండిపడ్డారు. సకాలంలో విత్తనాలు, ఎరువులు అందించలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అనంతపురం జిల్లాలో సాగు విస్తీర్ణం తగ్గినా తగినంత యూరియా ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. 30 వేల మెట్రికల్ టన్నులు వచ్చాయి.. గతం కంటే ఎక్కువ ఇచ్చాం అని ప్రకటనలకు మాత్రమే పరిమితం అవుతున్నారని, మరి వచ్చిన యూరియా అంతా ఎక్కడకు వెళ్లిందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారుల అండతో డిస్ట్రిబ్యూటర్ల నుంచి ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు యూరియా తరలిపోయిందని ఆరోపించారు. రైతాంగం సమస్యలపై ప్రతిపక్షాలు ప్రశ్నించినా, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా, పత్రికల్లో కథనాలు రాసినా ముఖ్యమంత్రి స్థానంలో ఉండి బెదిరిస్తారా? అంటూ మండిపడ్డారు. ఆగస్టు 10వ తేదీ వరకు వర్షాల జాడే లేకుంటే వచ్చిన యూరియా ఎక్కడకు వెళ్లిందని సూటిగా ప్రశ్నించారు. "మాపై కేసులు పెడతామని బెదిరించడం కాదు.. మీ వ్యవసాయశాఖ మంత్రి, కమిషనర్, జాయింట్ డైరెక్టర్లు, డిస్ట్రిబ్యూటర్లపై కేసులు పెట్టండి. ప్రజాప్రతినిధుల అండ ఉందన్న ధైర్యంతోనే యూరియాను బ్లాక్ మార్కెట్కు తరలించేశారు. అంతా అయిపోయాక చిన్న వ్యాపారులపై విజిలెన్స్ అధికారులు దాడులు చేస్తున్నారు. డిస్ట్రిబ్యూటర్లపై ఎందుకు కేసులు పెట్టడం లేదు. బ్లాక్ మార్కెట్కు తరలించిన సొమ్ము మీకు కూడా అందిందా? లేకపోతే ఎందుకింత ఉదాసీనంగా ఉన్నారు" అని చంద్రబాబును ప్రశ్నించారు. ఇప్పటికే రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర కల్పించలేకపోయారని, ఖరీఫ్ సీజన్లో ప్రత్యామ్నాయ పంటల సాగుపై కూడా దృష్టి సారించడం లేదన్నారు. హెచ్ఎల్సీకు నీరు వస్తున్నా నార్త్, సౌత్ కెనాళ్లను నీరు విడుదల చేయలేదని మండిపడ్డారు. తక్షణం నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అన్నదాతల పట్ల ప్రకృతి చిన్నచూపు చూస్తే ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని తెలిపారు. రైతాంగం సమస్యలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో నిరసన ర్యాలీలు చేపట్టి ఆర్డీఓలకు వినతిపత్రాలు అందించనున్నట్లు చెప్పారు. పెద్ద ఎత్తున రైతులు ర్యాలీలో పాల్గొని ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. అనంతపురం రెవెన్యూ డివిజన్కు సంబంధించి సెప్టెంబర్ 9వ తేదీన నగరంలోని జెడ్పీ కార్యాలయం ఎదురుగా ఉన్న వైఎస్ఆర్ విగ్రహం నుంచి ర్యాలీ ప్రారంభమై సప్తగిరి సర్కిల్ మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు కొనసాగుతుందని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు

## మహిళ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ



**అంకుశం న్యూస్అనంతపురం సెప్టెంబర్ 5:** అనంతపురం రాజీవ్ కాలనీ గ్రామానికి చెందిన నాగేంద్ర రోడ్డు ప్రమాదం ద్వారా మరణించడం జరిగింది వారి ఆర్థిక పరిస్థితి బాగాలేదని సోషల్ మీడియా ద్వారా తెలిసిన వెంటనే సుజాత, హేమలత, శ్రీలత, వారి ఆర్థిక సహకారంతో 50 కేజీల బియ్యం ప్యాకెట్టు ఒక నెలకు సరిపడే సరుకులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీ లత మాట్లాడుతూ ఈరోజు నాగేంద్ర వారి కుటుంబ పరిస్థితి చూసి చాలా బాధగా అనిపించింది సమాజ శ్రేయస్ కోసం మా మిత్రులు తామ వంతు గా సహకారం సరుకులు సహాయం గా అందించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. సుజాత, మాట్లాడుతూ వారి కుటుంబ పరిస్థితి చాలా బాధ కలిగించింది ఇంకా ఎవరైనా దాతలు దయచూపి వారి కుటుంబానికి సహకారాలు అందించాలని ఈ సందర్భంగా తెలియజేశారు భవిష్యత్తులో పిల్లల చదువులు గాని మరొక ఆర్థిక పరిస్థితికి మా వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో హేమలత, శ్రీలత, సుజాత, కేతా లోకేష్, సందీప్, కన్నా వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

## బీమా 69 వారోత్సవాల్లో ఏజెంట్ల కు సర్టిఫికెట్లను అందజేసిన బ్రాంచ్ మేనేజర్



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 5:** లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ అప్ ఇండియా (బీమా ) 69 వారోత్సవాల్లో భాగంగా సత్యసాయి జిల్లా ధర్మవరం lic బ్రాంచ్ కార్యాలయం లో 4 వ రోజు ఏజెంట్ల కు ,2025 జనవరి 20 వ తేదీన ఒకే రోజు దేశ వ్యాప్తంగా 5,88,107 పాలసీ లు చేసి గిన్నిస్ రికార్డ్ సాధించడంలో భాగస్వామ్యమైన ఏజెంట్ మిత్రులకు, lic బ్రాంచ్ మేనేజర్ ఎమ్.విజయ శేఖర్ చేతులు మీదుగా ( Guinness World record) సర్టిఫికెట్ ప్రధానం చేయడమైనది. ఈ కార్యక్రమంలో HGA ఆనంద్ రావు,అధికారులు, డెవలప్మెంట్ ఆఫీసర్లు,Lic ఏజెంట్లు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.